**కథ**

# పరిష్కారం

అర్ధరాత్రి దాటాక ఆ స్థితిలో వచ్చిన కొడుకుని చూసిన అన్నపూర్ణ ్మకు దుఃఖం ఆగింది కాదు.

ఈరోజు కూడా తాగ ్చాడు అజయ్.

గత పదిరోజులుగా యిదే వరస. కొడుక్కి ఎలా చెప్పాలో అర్థం కావడం లేదు. ఇంజనీరింగ్ రెం ో సంవత్సరం చదువుతున్న కొడుక్కి తాగడం మంచిది కాదన్న సంగతి తెలియందేమీ కాదు.

అజయ్ ఏమీ మాట్లాడకుండా, అన్నం క ా తినకుండా తన గదిలోకి పోయి తలుపే ు న్నాడు.

ఎంతో బుద్ధిమంతుడనుకున్న కొడుకు ా అయ్యేసరికి ఆమె తట్టుకోలేకపోతోంది.

వీధి తలుపేసి తమ గదిలోకొచ్చింది. ర్త రఘురామ్ యింకా నిద్ర పోవడం లేదు.

''అజయ్ వచ్చాడా'' అనడిగాడు.

''ఆ'' అంది ముభావంగా.

''ఈరోజు కూడా తాగొచ్చాడు కదూ''

''అవునండి'' అంటూ భర్త గుండెలమీద పడి భోరున ఏడ్చింది.

''ఊరుకో పూర్ణా! యింతకు ముందు లేని అలవాటు యిప్పుడొచ్చిందంటే స్నేహితుల బలవంతం అయివుంటుంది. అలా అని మనం చ ్తూ కూర్చుంటే వాడు పక్కా తాగుబోతు అ ్నా ఆశ్చర్య పోనక్కర్లేదు. దీనికేదో పరిష్కారం ్లో

అజయ్‌ని పెద్ద యింజనీ ని చెయ్యాలనుకున్నారా దంపతులు. కాని యిప్పట్నుంచే తాగుడ అలవాటు చేసుకున్నాడంటే వాడెలా తయారవుతాడో తలుచుక ుంటుంటే భయమేస్తుంది. ఎలాగైనా వాడి అలవాటుని మాన్పిం ాలి. వాడి మనస్సు బాధపెట్టకుండా సున్నితంగా ఈ మస్యను పరిష్కరించాలి.

చించాలి. నువ్వేం చెప్పకు వాడికి. నేను ేడా ఏమీ చెప్పను. మనం చెబితే వాడింకా ్రపో తాడు...నువ్వింక పడుకో'' అని భార్యతో ్పాడే గాని అతనూ నిద్రపోలేక పోయాడు. ్పూ ర్ణమ్మ సరేసరి.

రఘురాం ఆలోచనలో పడ్డాడు. ఏం చెయ్యాలి? ఎలా చెయ్యాలి? ఏం చేస్తే వా అల వాటు నుంచి బయటపడతాడు. తెల్లవార్లు ్లో చిస్తూనే వుండిపోయాడు.

★★★

రఘురాం ఓ ఆఫీసులో సెక్షనాఫీసరు పని చేస్తున్నాడు.

ఒక్కడే కొడుకు. అతన్ని గారం గానే పెంచాడు. అజయ్‌ని పెద్ద యింజనీరుని చె ్యాల నుకున్నారా దంపతులు. కాని యిప్పట్నుంచే తాగుడు అలవాటు చేసుకున్నాడంటే వాడెలా తయారవుతాడో తలుచుకుంటుంటే భయమేస్తుంది. ఎలాగైనా వాడి అలవాటుని మాన్పించాలి. వాడి మనస్సు బాధపెట్టకుండా సున్నితంగా ఈ సమస్యను పరిష్కరించాలి. ఈ వయస్సులో కుర్రాళ్ళ మనసులు చంచలంగా వుంటాయి. ఒక్కోసారి మనం చేసే ప్రయత్నాలు బెడిసికొడతాయి. అలాంటప్పుడు చాలా బాధపడవలసి వస్తుంది.

ఇలాంటివి చాలా సెన్సిటివ్ థింగ్స్. చేసే ప్రయత్నాలు సరిగ్గా వున్నప్పుడు మాత్రమే ఆశించిన ఫలితాలు చేకూరతాయి. దీనికి ఎలాంటి పరిష్కారం కనుగొనాలా అని తీవ్రంగా ఆలోచించాడు.

రోజూ సాయంకాలమప్పుడు రఘురాం ఫ్రెండ్స్‌తో కాలక్షేపం చేస్తాడు. కాని అజయ్ యిలా ప్రవర్తిస్తున్నప్పటి నుంచీ అతను వారితో సరిగ్గా గడపలేక పోతున్నాడు. ఏదో పోగొట్టుకున్న వాడిలా వుంటున్నాడు. వాళ్ళు కారణం అడిగినా చెప్పలేకపోతున్నాడు.

ఏం చెప్పాలి? ఎలా చెప్పాలి?

★★★

ఓ ఆదివారం ఉదయం పదిగంటలప్పుడు అజయ్ బయటకి వెళ్ళబోతుంటే రఘురాం కొడుకుని పిలిచాడు.

''అజయ్! ఓ సారి మా ఫ్రెండ్స్ యిళ్ళకు పోయొద్దాంరా. వాళ్ళూరికే గొడవ పెడుతున్నారు నిన్ను చూసి చాలా కాలమయిందని. సరదాగా అలా వెళ్ళొద్దాంరా''

అజయ్ ఏమనుకున్నాడో ఏమో సరే అన్నాడు.

ఇద్దరూ స్కూటర్ మీద బయలుదేరారు. దార్లో ఏవో చిన్న చిన్న విషయాలు మాట్లాడుకున్నారు.

స్కూటర్ ఓ యింటిముందాగింది.

అది సత్యం ఇల్లు. అతను రఘురాం పనిచేసే ఆఫీసులోనే వేరే సెక్షన్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నాడు.

గుమ్మం దగ్గరకు పోయి తలుపు కొట్టబోయే సరికి లోపలి నుంచి గట్టిగా అరుపులు, పెద్దపెద్ద శబ్దాలు వినిపిస్తున్నాయి. యిద్దరూ నిశ్శబ్దంగా అక్కడే ఆగిపోయారు.

''చావవే...చావు...నీ బాబుగారి సొమ్మేదో నాకిస్తున్నట్లు బాధపడతావేం. నేను సంపాదించుకుంటున్నాను కాబట్టి నా యిష్టమొచ్చినట్లు తాగుతాను. నువ్వెవరివే చెప్పడానికి అంటూ సత్యం గట్టిగా భార్యను కొడుతున్న శబ్దం విన్పించింది.

''చంపండి..రోజూ తాగొచ్చి నానా హింసలు పెట్టే బదులు ఒక్కసారిగా నన్ను పీక పిసికి చంపెయ్యండి. సంపాదించినదంతా మీ తాగుడికే సరిపోతుంది. పగలూ రాత్రీ లేదు ఏకంగా తాగడమే మీ పని. సంసారం గుల్లయిపోయింది మీ తాగుడు వల్ల. అంత తాగుడే మీకవసరమైనప్పుడు మేమెందుకు ఈయింట్లో. నేనూ పిల్లలు మా పుట్టింటికి పోతాం'' అంటూ సత్యం భార్య ఏడుస్తూ అరుస్తోంది.

''పొండే, పీడ పోతుంది. మీరంతా పోతే హాయిగా తాగుతూ గడుపుతాను. మీ గోలతో తాగేనన్న ఆనందం కూడా వుండటం లేదు, తక్షణమే పొండి'' అంటూ గట్టిగా అరుస్తున్నాడు సత్యం.

రఘురాం కొడుకు వంక చూశాడు. అజయ్ తలతిప్పుకున్నాడు.

''పద అనవసరంగా వచ్చాం. వీడింత తాగుబోతని నేననుకోలేదు. తాగి పెళ్ళాన్ని నానా హింసలు పెడుతున్నాను వెధవ'' అంటూ అక్కడనుంచి నడిచాడు.

అజయ్ అతన్ని అనుసరించాడు.

రఘురాం స్కూటర్ స్టార్ట్ చేశాడు. వెనుక కూర్చున్న అజయ్‌లో ఏవో ఆలోచనలు ముసురుకుంటున్నాయి. స్కూటర్ రెండు వీధులు తిరిగి ఓ యింటి ముందాగింది. అది శివం యిల్లు. అతను ఓ ప్రైవేట్ కంపెనీలో మంచి ఉద్యోగమే చేస్తు

న్నాడు. రఘురాంకి మంచి ఫ్రెండు. ఇం తలు
వులు తీసే వున్నాయి. యిద్దరూ లోప నడి
చారు. శివం భార్య వాళ్ళని చూసి రండి
అన్నయ్యా...రాబాబూ కూర్చోండి'' ంటూ
ఆహ్వానించింది.

ఆమెని చూసి ఆశ్చర్యపోయాడు జయ్.
ఎలావుండే ఆమె ఎలా అయిపోయింది. రిగి,
మాసి వున్న చీర, జాకెట్టులేసుకుంది. ంట్లో
సామాన్లు కూడా అంతంత మాత్రంగా ఉ ్నయి.
శివం మంచి ఉద్యోగమే చేస్తున్నాడుగా మరి ఈవిడిలా వుందేమిటి?

''శివం లేడా అమ్మా'' అడిగాడు రఘురాం.

అలా అడిగేసరికి ఆమె కళ్ళలో నీళ్ళు నింపుకుంది. దుఃఖాన్ని అపుకోవాలనుకుంది గాని ఆమెవల్ల కాలేదు. పవిట చెంగు ముఖానికి కప్పుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

కంగారుపడ్డాడు రఘురాం. ''ఏమయ్యిందమ్మా, శివం ఏడి''

ఆవిడ కాస్సేపు మాట్లాడలేదు. దుఃఖాన్ని దిగమింగుకుని ''ఏం చెప్పమంటున్నారన్నయ్యా. ఆయన తాగుడు రోజు.రోజుకి ఎక్కువై పోతోంది. ఈ మాయదారి అలవాటు ఎలావచ్చిందో కాని యింటిపట్టున అసలు వుండటం లేదు. రోజులో ఎక్కువ భాగం క్లబ్‌లోనే గడుపుతున్నారు. రాత్రనగా పోయారు యిప్పటికీ రాలేదు. జీతం సరిపోక అప్పులు పెరిగాయి. యింట్లోకి కావలిసి
నవేం తేరు. చెప్పుకుంటే సిగ్గుచేటు మీ ప్పుడు
కాఫీ యివ్వాలన్నా కూడా యివ్వలేని. ః ్థితి''
అంటు గుడ్లలో నీళ్ళు కుమ్మకుంది.

''ఛ! ఛ! వీడిలాంటి వాడనుకోలేదమ ఏదో
కొద్దిగా తాగుడలవాటుందంటే కంపెనీ సే తాగు
తున్నాడనుకున్నాను కాని కుటుంబాన్ని ర్వనా
శనం చేసేలా అది మహమ్మారిలా తయ ంయిం
దని తెలీదు'' అంటూ బాధపడ్డాడు రఘు ం.

అజయ్ మనస్సయితే మరీ వికలమైపో ంది.
ఆమె స్థితిని, అక్కడి పరిస్థితిని చూసి అత భరిం
చలేకపోయాడు.

''వస్తానమ్మా బాధపడకు. వాడే మా ాళ్ళే.

నేనూ గట్టిగా చెబుతాను'' అంటూ కొడుకుతో అక్కడినుంచి బయలుదేరాడు.

''ఈ రోజేం బావుండలేదురా అజయ్! ఏదో సరదాగా ఫ్రెండ్స్‌తో గడుపుదామని నిన్ను తీసుకువస్తే ఆ



వెధవలిద్దరూ ఎలా తయారయ్యారో చూడు. పద మా సుందరం గాడింటికైనా వెళదాం. వాడికి లాంటి తాగుడలవాటు లేదులే'' అంట అక్కడ నుంచి సుందరం యింటికి తీసుకెళ్ళాడు.

సుందరం ఆ వూళ్ళో ఓ పెద్ద కాంట్రాక్టరు. బాగానే సంపాదించాడు. అతనికిద్దరు పిల్లలు. యిద్దరూ చదువుకుంటున్నారు. తండ్రీ, కొడుకులిద్దరూ అక్కకికెళ్ళేసరికి సుందరం దంపతులు దిగులుగా కూర్చున్నారు.

''ఏమయిందిరా సుందరం! అలా వున్నారేంటి'' అడిగాడు రఘురాం.

''ఏం చెప్పమంటావురా. మా పెద్దోణ్ణి పోలీసులు అరెస్టు చేసారట. యిప్పుడే ఫోనొచ్చింది. ఏం చెయ్యాలో తోచడం లేదు. యింతలో నువ్వొచ్చావు'' అంటూ కళ్ళునీళ్ళు పెట్టుకున్నాడు సుందరం. అతని భార్యకూడా దుఃఖాన్ని దిగమింగుకుంటోంది.

''ఏం జరిగింది'' అడిగాడు.

''బార్‌లో బాగా తాగి ఎవణ్ణో తన్నాడట. వాడు పోలీసులకు రిపోర్టిస్తే వాళ్ళొచ్చి వీణ్ణి తీసుకుపోయారు'' అన్నాడు బాధగా.

''అవునూ మీ వాడేం చదువుతున్నాడు''

**తట్లా రాంబాబు**

''ఏం చదువు అదో పెద్ద చదువా. ఓ ఫైనల్లో కొచ్చాడు. అది పూర్తయితే వాణ్ణికూడా కాంట్రా క్టుల్లోనే పడేద్దామనుకున్నాను. చిన్నాడి ఇంట రులోనే వున్నాడు. వీడికీ అలవాటున్నట్ల ది. పిల్ల లలా తయారయితే తల్లిదండ్రులుగా వమెంత బాధపడతామో వాళ్ళు ఆలోచించరు. ఎ సంపా దిస్తే మాత్రం ఏం లాభం చెప్పు. ఏదో పరదాకి తాగుతున్నార్లే వాళ్ళేమనుకుంటారని చ చూడ నట్లూరుకుంటే అదిప్పుడు నా కొంపవ చింది. వాణ్ణి పోలీసులు అరెస్టు చేసారంటే నా త చెడ్డ పేరో చూడు. కష్టపడి సంపాదించుకు మంచి పేరంతా తాగుబోతులైన కొడుకుల వల్ల నాశనమ యిపోయింది. ఈ వెధవ తాగుడు ఎన్ కుటుం బాల్ని నాశనం చెయ్యడమే కాకుం ఎంత మందిని మానసిక క్షోభకు గురిచేస్తు తాగే వాళ్ళు ఎందుకు గ్రహించరో అర్థం కావ లేదు. ఈ విషయంలో నువ్వు చాలా అదృష్టవ కుడివనే అనుకుంటాను. రత్నం లాంటి డుకుని కన్నావు'' అన్నాడు సుందరం.

ఉలిక్కిపడ్డాడు అజయ్! తల వంచ న్నాడు ఎటూ చూడలేక.

''నువ్వేం బాధపడకురా. ఎస్సై నాకు తెలిసిన వాడే. నేను చెప్పి కేసు లేకుండా చేస్తాలే. గా అజ య్‌ని యింటివద్ద దింపి స్టేషన్ కెళతాను. వాడింటి కొచ్చిన తరువాత ఏమీ అనకు. నెమ్మది చెపితే వాడే మానుకుంటాళ్ళే'' అని చెప్పి అక్క నుంచి కొడుకుని తీసుకుని బయటకొచ్చాడు రఘురాం.

''ఈరోజు నీ మూడ్ పాడుచేసిన న్నా(నా అజయ్! శలవురోజు నీ ఫ్రెండ్స్‌తో గ కుండా అనవసరంగా యిటు తీసుకొచ్చాను'' క పకుతో అన్నాడు రఘురాం.

''అదేం లేదు నాన్నగారూ'' అని న్నాడు గాని అజయ్ మనస్సులో ఏవేవో ఆలోచ ను.

ఇంటిదగ్గర అజయ్‌ని దింపి ''నేనోస పోలీస్ స్టేషన్ కెళ్ళొస్తాను'' అని చెప్పి కూటర్ని ముందుకు నడిపించాడు.

అజయ్ యింట్లో కొచ్చాడు. వ స్సంతా చాలా చికాగ్గా ఉంది. ఆ మూడు కుటుంబాల్ని చూసొచ్చాక అతనికనిపించింది. 'తన వల్ల తమ కుటుంబం కూడా అలా అయిపోతుందా' అని. ఆ రోజు సాయంత్రం తల్లీ, తండ్రీ హాల్లో కూర్చొని టీ తాగుతుంటే అక్కడికొచ్చాడు అజయ్.

''రారా కన్నా'' అని పిలిచింది అన్నపూర్ణమ్మ.

తల్లి ప్రక్కన కూర్చున్నాడు అజయ్.

''వాడికి డబ్బులేమన్నా కావాలేమో చూడు బయటకెళుతున్నట్టున్నాడు'' అన్నాడు రఘురాం.

తల్లి ఒళ్ళో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చాడు అజయ్.

కంగారు పడింది అన్నపూర్ణ.

''ఏమయింది బాబూ'' అంటూ అతని జుట్టు లోకి వేళ్ళు పోనిచ్చి ప్రేమగా దువ్వింది.

''నన్ను క్షమించమ్మా. నేనెంత పెద్ద తప్పు చేయబోయానో తలుచుకుంటుంటే నాకే సిగ్గుగా వుంది. ఎంతో హాయిగా వున్న మన కుటుంబం నా వల్ల నాశనం కాకూడదు. మిమ్మల్నెంతో మానసిక క్షోభకు గురి చేసాను. యింకెప్పుడూ తాగను. మీ యిద్దరి మీద ఒట్టు'' అంటూ వెక్కి వెక్కి ఏడ్చాడు.

అన్నపూర్ణ ప్రేమగా కొడుకుని నిమిరి భర్తవంక చూసింది నవ్వుతూ. రఘురాం కూడా చిరునవ్వు నవ్వాడు.

**ఉపసంహారం:** అక్కడ డైనింగ్ టేబిలు చుట్టూ అంతా భోజనాలకు కూర్చున్నారు.

''మీ అందరికీ ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలియడం లేదు. మీరు చేసిన మేలు నేనెప్పటికీ మరిచిపోలేను. పతనం వైపు పయనించబోయిన నా కొడుకుని సరియైన మార్గంలో పెట్టడానికి మీరంతా మీవంతు కృషి చేసారు, చాలా థాంక్స్'' అన్నాడు రఘురాం కృతజ్ఞత నిండిన స్వరంతో.

''మాదేం వుందిరా స్నేహితుడికి ఆమాత్రం చెయ్యలేమా. మీ వాడు అలా తయారవుతుంటే వాణ్ణి మార్చాలనే నీ ప్రయత్నంలో మేం తలో చెయ్యి వేసాం అంతేగా'' అన్నాడు సత్యం.

''అదేం చిన్నవిషయం కాదుగా. మా వాడి దృష్టిలో మీరు, మీ పిల్లలు తాగుబోతులుగా ముద్ర వేసుకున్నారు. అదే నాకు చాలా బాధగా వుందిరా''

''పోనీలేవోయ్! మేమెలాగూ నిజ జీవితంలో తాగడం లేదుగదా. కనీసం యిలాగైనా తాగు బోతు వేషాలైసామనుకుంటాం'' అన్నాడు శివం నవ్వుతూ.

''నువ్వు నీ కొడుకు సమస్యను డీల్ చేసిన విధానం బావుందిరా. వాడు చేసిన తప్పుని తెలుసు కుని తనంత తాను మారడానికి నువ్వు ఎన్నుకున్న పరిష్కారం మాకు నచ్చింది. చాలా మంది తల్లిదం డ్రులు తమ పిల్లలు తప్పులు చేస్తుంటే బెంబేలు పడి పోయి వాళ్ళని మందలించే విషయంలో గందర గోళ పరిస్థితులు సృష్టించి వాళ్ళింకా పెద్ద పెద్ద తప్పులు చేయడానికి కారకులవుతారు. కాని సమ స్యను సున్నితంగా పరిష్కరించడానికి పూను కోరు. యిలాంటి పరిష్కారాలు యువతను పెడ త్రోవనుంచి బయట పడేస్తాయి. యిది చాలా మంది తెలుసుకోరు. మీవాడు మారాడు మాకంతే చాలు. యిందులో నువ్వారికే మాకు కృతజ్ఞతలు చెప్పుకోనక్కర్లేదు. మేం నీకు ప్రాణ స్నేహితులం. స్నేహం కోసం మేమేదైనా చేస్తాం'' అన్నాడు సుందరం.

''మీరు సరేరా! మీ భార్యలను కూడా యిందులో భాగస్వాములను చేసారు'' అంటూ వారివంక తిరిగి ''మీరు నా సొంత తోబుట్టువుల కంటే ఎక్కువ బాధపడి నా సమస్యకు పరిష్కారం చూపారమ్మా. మా కుటుంబం మీకెప్పుడూ రుణ పడి వుంటుంది'' అన్నాడు రఘురాం.

''బలే వారన్నయ్యా! రేపు మా పిల్లలు తప్పు చేస్తుంటే మీరూరుకుంటారా చెప్పండి. మనలో మనకు కృతజ్ఞతలేమిటి!'' అంటూ సత్యం భార్య అన్నపూర్ణతో ''ఏమమ్మోయ్ వదినమ్మా మేం కబుర్లు చెప్పుకుంటుంటే చూడటమేనా లేక మా కేమైనా వడ్డించేదుందా లేదా?'' అనడంతో అంతా ఫక్కుమని నవ్వారు. ★




